మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# వరద నష్టాన్ని అంచనా వేయాలి

◆ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** భారీ వర్షాలకు జిల్లాలో వరద నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేధికను ఎప్పటికప్పుడు అందించుటకు వాస్తవిక నివేదికలను సమర్పించాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఆస్తి నష్టం, ప్రాణనష్టం, పంట నష్టం వివరాలను శాఖల వారీగా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటి వరకుఎన్ని ఎకరాల పంట నష్టం వాటిల్లిందని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేధికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోఇప్పటి వరకు ఎంత మందిని రెస్క్యూ చేసి కాపాడిన పూర్తి వివరాలతో పాటుపశువులు, పాఠశాలలు, ఆసుపత్రుల మరమ్మత్తుల వివరాలను సైతం అందిం చాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన రిలీఫ్ క్యాంపుల వివరాలను సైతం వెల్లడించాలని సూచిం చారు. ముఖ్యంగా ఆర్అండ్‌బీ రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు నష్టంతో పాటు కల్వర్టులు, బ్రిడ్జిల నష్టాన్ని కూడా వెల్లడించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాల వల్ల వరద నష్టాన్ని అంచనా వేస్తున్నామని వివరించారు. జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని వివరించారు. జిల్లా వ్యాప్తంగా గత నెల 30వ తేదీ నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు జిల్లాలో 20.7 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైందని తెలిపారు. పంచాయతీ రాజ్, రోడ్లు, ఆర్అండ్‌బీ రోడ్లు, ఎంత మేరకు దెబ్బతిన్నాయో నివేధికలు అందించాలన్నారు. ఏమైన చెరువులు, కెనాల్, బ్రిడ్జిలు దెబ్బతిన్న వివరాలను ఇరిగేషన్ శాఖకు సమర్పించాలన్నారు. జిల్లాలో ఏమైనా ప్రభుత్వ పాఠశాలలు దెబ్బతింటే విద్యాశాఖ నుంచి వివరాలను సేకరించాలని సూచించారు. జిల్లాలో తహసీల్దార్లు, ఎంపీడీఓలతో మాట్లాడి జిల్లా వ్యాప్తంగా ఎన్ని ఇండ్లు కూలి నవి సమగ్ర వివరాలు తెలియపర్చాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం ద్వారా సురక్షితమైన తాగు నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల అభివృద్ధి అధికారులు పంచాయతీ సెక్రటరీలు హెడ్ క్వార్ టర్ మెయింటైన్ చేయాలని సంబంధిత డీపీఓను ఆదేశించారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాల న్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, కలెక్టరేట్ ఏవో సమగ్ర సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, ఆయా శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.



బాధితులతో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, బాలునాయక్

## రిస్క్ చేసి కాపాడిన

# రెస్క్యూ బృందం

◆ సిద్దాపూర్ దుందుభీ వాగులో చిక్కుకున్న చెంచు బిడ్డలు ◆ బాధిత చెంచులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే
◆ ప్రజల మనిషిగా ముందుకు సాగుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



దుందుభీ వాగులో చిక్కుకున్న బాధితులు



బాధితుల దగ్గరికి వెళ్తున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** గత 2 రోజులుగా భారీ వర్షాల రాకతో కురిసిన వర్షానికి చెరువులు, కుంటలు నిండి ఏరులై పారి సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి నిత్యావసర సరుకులు కొనుగోలు చేసుకునే పరిస్థితులు లేక ఆయా గ్రామాల ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మరికొన్ని గ్రామాల సరిహద్దుల్లో ఉన్న వాగులు కోతకు గురి కావడంతో రహదారులపైకి వరద నీరు చేరుకొని రాకపోకలు నిలిచిపోయాయి. ఇది ఇలా ఉంటే అచ్చంపేట నియోజకవర్గంలో నల్లమల్ల ప్రాంతంలో దుందుభీ వాగు ఉధృతంగా ప్రవహించడం వల్ల కొన్ని గ్రామాలు ముంపుకు గురయ్యాయి. ముంపుకు గురైన గ్రామాల ప్రజలకు పునరావసం కల్పించి మనోధైర్యాన్ని అందించి వైద్య పరీక్షలను నిర్వహించి నిత్యావసర సరుకులను అందించి ప్రజలకు అండగా నిలుస్తూ కొండలు, కోనలు, వాగులు, వంకలు లెక్క చేయకుండా రహదారులు లేకున్న కాలి నడకపై ప్రజల వద్దకు చేరుకొని వారి అవసరాలను తీరుస్తూ ప్రజల మనిషిగా ముందుకు సాగుతున్నారు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. నియోజకవర్గ పరిధిలోని సిద్దాపూర్ గ్రామ సమీపంలో దుందుభీ వాగులో చేపల వేటకు వెళ్లిన 11 మంది చెంచు బిడ్డలు దుందుభీ ప్రవాహంలో చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ హుటాహుటిన రెస్క్యూ బృందానికి సమాచారాన్ని అందించి తనతో పాటు పోలీస్ భద్రత సిబ్బందితో కలిసి తెల్లవారుజామున 5 గంటలకే దుందుభీ వాగు పరిసర ప్రాంతానికి చేరుకున్నారు. వాగులో చిక్కుకున్న 11 మందిని కాపాడేందుకు పోలీస్ భద్రత సిబ్బంది తమ ప్రాణాలను లెక్క చేయకుండా రిస్క్ చేసి చెంచు బిడ్డలను కాపాడారు. వారిలో ఓ పసికూన ఉండటంతో ఎమ్మెల్యే వంశీ కృష్ణ వైద్య పరీక్షలు నిర్వహించి నిత్యావసర సరుకులు తాగునీరు, మందులను అందించారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితిని పరిశీ లించి ఎలాంటి ప్రమాదం లేదని తెలిపారు. అనం తరం సరిహద్దు ప్రాంతంలో ఉన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ విషయం తెలుసుకొని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి వరదలో చిక్కుకున్న కుటుంబాలను పరామర్శించి పునరా వసం మనోధైర్యాన్ని కల్పించి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో నియోజక వర్గ పరిధిలోనిలోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఎటువంటి ఇబ్బందులు

–మిగతా4లో..

# గుండోని చెరువుకు తక్షణమే మరమ్మతు చేయాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి
- కోయిల్‌కొండ మండలం దమ్మాయిపల్లిలో పర్యటన



చెరువు కట్టను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న కోయిలకొండ మండలం దమ్మాయిపల్లి గ్రామం గుండోని చెరువుకు తక్షణమే తాత్కాతిక మరమ్మతులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి నీటటి పారుదల శాఖ పర్యవేక్షక ఇంజనీర్‌ను ఆదేశించారు. మంగళవారం ఆమె దమ్మాయిపల్లి గుండోని చెరువును, దమ్మాయిపల్లి ఊర చెరువును, గణపతిరాయ చెరువులను ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. దమ్మాయపల్లి గుండోని చెరువు వర్షాలకు పాక్షికంగా దెబ్బతినిందని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించగా, తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు ఆమె ఆదేశించారు. వర్షంనీరు ఎక్కువై దమాయిపల్లి ఊరచెరువు అలుగు తెగిపోయే పరిస్థితికి రాగాగ్రామస్తులు అలుగు తీసివేయగా, ఊర చెరువుకు సైతం మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గణపతి రాయ చెరువును తనిఖీ చేశారు. గణపతిరాయ చెరువుకట్ట పలు వంకర్లు తిరిగి ఉందని గ్రామస్తులు, రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, భవిష్యత్తులో చెరువు కట్టకు ఇబ్బందులు కలగకుండా చెరువు కట్టను విస్తరించేందుకు అంచనాలు సమర్పించాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరెందర్‌రెడ్డిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంటకోయిల్‌కొండ మండలం ప్రత్యేక అధికారి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి మధుసూదన్‌గౌడ్, ఇరిగేషన్ ఎస్ఈ చక్రధర్, ఈఈ వెంకటయ్య, పంచాయతీరాజ్ ఈఈ నరేందర్‌రెడ్డి, ఎంపిడిఓ కాలప్ప, తహసిల్దార్ రాజా గణేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 2024-2025 విద్యాసంవత్సరంలో

# పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్




ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల, సెప్టెంబర్3 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లాలో 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణతను సాధించడం మన ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. మంగళవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు వివిధ విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రధానాచార్యులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కెజిబివి) ప్రిన్సిపాళ్లు, మండల పరిపాలనాకార్యదర్శి కార్యాలయం (ఎంపిటి బిసిడబ్ల్యూ ఆర్‌సి) అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులతో స్వీయ సమీక్ష జరిపి, విద్యారంగంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసు కొని వాటి పరిష్కారానికి ముఖ్యమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను అన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని అన్నారు. గతంలో పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో రెండో చివరిగా నిలిచిన పరిస్థితిని పరిగణనలోకి తీసుకోని, విద్యారంగ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఉపాధ్యాయుల, విద్యా సంస్థల, సంబంధిత అధికారుల ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రతి విద్యార్థి యూనిఫామ్ తప్పని సరిగా ధరించాలని, యూనిఫామ్ ద్వారా విద్యార్థులలో సమానత్వం, క్రమశిక్షణ పెంపొందించవచ్చని, ఎవరైనా యూనిఫామ్ లేకుండా స్కూల్‌కు వస్తే, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులలో శ్రద్ధ, నేర్చుకునే తపన, పాఠాలు అర్ధంఅయ్యే విధంగా, సృజనాత్మకతను పెంపొందించేలా ఉపాధ్యాయులు తమ బోధన చేయాలన్నారు. విద్యా వాలంటీర్‌లను త్వరలోనే నియమించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల హాజరును పెంచడంలో, ప్రతి స్కూల్ అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని, విద్యార్థులు స్కూల్‌కు రెగ్యులర్‌గా రావడం ద్వారా వారి చదువులో ముందడుగు వేయగలుగుతారని అన్నారు. హాజరు శాతం పెంచడానికి, అవసరమైన ప్రయత్నాలు చేయాల్సిన బాధ్యతప్రతి ప్రధానోపాధ్యాయుడు తీసుకోవాలన్నారు. అలాగే ఉపాధ్యాయుడు సమయానికి తరగతులకు రాకపోతే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సమయాన్ని అనుసరించి తరగతులు నిర్వహించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను పెంపొందిం చేందకు, తమ బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల హాజరును, పాస శాతం, యూనిఫామ్ పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించాలన్నారు.

–మిగతా4లో..

# చెరువుల ఆక్రమణపై చర్యలు తప్పవు

- జిల్లాలో అత్యధికంగా 12 సెంటీమీటర్ల వర్షపాతం
- వరద సహాయ చర్యల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- ప్రజల ధన, మాన ప్రాణాల రక్షణే మా లక్ష్యం
- రూ.112 కోట్లతో ప్రత్యేక ప్రణాళికలు
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** ప్రజల ధన, మాన ప్రాణాలకు రక్షణ కల్పించడమే మా లక్ష్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 1న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నడూ లేని విధంగా 12.1 సెం.మీ. వర్షపాతం నమోదైంది. దీంతో అంతకు ముందు వాతావరణ శాఖ ఇచ్చిన హెచ్చరిక మేరకు జిల్లాలోని ప్రతిశాఖ అధికారులను, ప్రజా ప్రతినిధులను సమాయత్తం చేయడం జరిగింది. పుర ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్ని శాఖల అధికారులకు, కౌన్సిలర్‌లకు ప్రతి వార్డులో పర్యటించి ప్రజలకు మనోధైర్యం కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. వారు కూడా ప్రజలకు ఉదయం నుంచే అందుబాటులో సాయంత్రం దాకా ప్రజలకు కావాల్సిన అవసరాలను తీర్చేందుకు తమ శక్తి కొలది సహాయం చేశారని, భారీగా జరగాల్సిన నష్టాన్ని తగ్గించేందుకు అన్ని శాఖల అధికారులు చేసిన కృషి అభినందనీయమని అన్నారు. గతంలో నమోదైన వర్షపాతం 9 సెంటీమీటర్ల మాత్రమే నమోదైనట్లు అధికారుల ద్వారా తెలిసిందని ఆ రిపోర్టులు కూడా తెప్పించుకోవడం జరిగిందని, కానీ గతంలో భారీగా నష్టం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. కొత్త చెరువు చుట్టూ ఉన్న డ్రైన్‌లను పూర్తి చేసి ఉంచడంతో పాటుగా అక్కడక్కడా మిగిలిపోయిన డ్రైన్ పనులను పూర్తి చేయమని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, భవిష్యత్తులో వరదలు రాకుండా, రానున్న అమృత్ పథకంలో వచ్చే నిధులను పక్కా ప్రణాళిక తోటి రానున్న రెండు మూడు సంవత్సరాలలో తాగు, సాగునీరు సమస్యల రాకుండా చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. గత పాలకులు తప్పుల తడకగా వేలకోట్ల రూపాయలతో ప్రారంభించిన మిషన్ భగీరథపథకంలో ప్రజల దాహార్తిని తీర్చలేకపోయారని మండి పడ్డారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే తాగునీటి కోసం రూ.1600 కోట్ల ప్రణాళికలు సిద్ధం చేశారని మహబూబ్‌నగర్ జిల్లాకు రూ.110 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, మా ప్రభుత్వం ఏదో ఒకటి చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించి, మోసం చేయాలనుకోవడం లేదని, వ్యవసాయంతాగునీరు అలాగేవిద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ, అవకాశాల విషయంలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మొన్న వచ్చిన భారీ వరదలకు ఎక్కువ నష్టం జరగకుండా ఉండేందుకు పుర ప్రముఖులు, ప్రజలు, యువత అన్ని శాఖల అధికారులు కలిసి కట్టుగా పనిచేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ప్రజలకు సహాయం చేశారని అందరికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన చెప్పారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకునే పూర్తి స్వేచ్ఛ, అధికారంరెవెన్యూ అధికారులకుఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఏ విధంగా అయితే చెరువులు, కుంటలు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటున్నారో అలాగే ఇక్కడ కూడా అలాగే ఉంటుందని ప్రభుత్వ భూముల విషయంలో రాజకీయ నాయకుల ప్రమేయం ఉండరాదని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, నాయకులు వినోద్‌కుమార్, సిరాజ్ ఖాద్రి, సురెందర్‌రెడ్డి, లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, ఫీవర్ సర్వే పకడ్బందీగా జరగాలి

- దోమలు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- వారంలో రెండు రోజులు డ్రైడే కార్యక్రమం చేపట్టాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల ఇంటి మిద్దెలు, పాత టైర్లు, కుండలు, ఇతర ప్లాస్టిక్ సమాన్లలో నిలువ నీరు ఉండకుండా ఎప్పటికప్పుడు పారవేసే విధంగా డ్రైడే కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించి దోమలు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం వనపర్తి మండలంలోని అచ్చుతాపూర్, పెద్దమందడి, అనకాయపల్లి తాండాలో కలెక్టర్ పర్యటించారు. డ్రైడే కార్యక్రమం నిర్వహణతో పాటు అంకాయపల్లి తాండా లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పెద్దమందడి కస్తూర్బా బాలికల విద్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని పరిశీలించారు. డ్రైడే సందర్భంగా గ్రామాల్లో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలు, డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఇంటిని సందర్శించారు. పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనికీ చేసిన కలెక్టర్ ఓ.పి రిజిస్టర్లు, ఈ.డి.డి స్టాక్, రక్త నమూనాల పరీక్షల రిజిస్టర్లను తనికీ చేశారు. జ్వరం వచ్చిన ప్రాంతంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చుట్టుపక్కల ప్రాంతంలో నిల్వ నీరు లేకుండా చేయటంతో పాటు ఫీవర్ సర్వే పకడ్బందీగా నిర్వహించి వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. పెద్ద మందడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యాన్ని సందర్శించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిరక్షించడంతోపాటు పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, విద్యార్థుల మెస్ కమిటీ ద్వారా సరకుల నాణ్యత ధృవీకరణ చేయించి రిజిస్టరులో సంతకాలు తీసుకోవాలని సూచించారు. పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఈ మధ్యకాలంలో వచ్చిన అవుట్ పేషంట్లు, అందులో జ్వరంతో వచ్చిన వారు ఎంతమంది, ఎంతమందికి రకతన నమూనాలు సేకరించారు. వాటిలో పాజిటివ్ కేసులు ఎన్ని అని ప్రశ్నించారు. బర్త్ ప్లాన్ ఈ.డి.డి రిజిస్టరును పరిశీలించారు. రక్త నమూనాలు సేకరించిఎలిజా పరీక్షకు పంపిం చాలని సూచించారు. పాముకాటు, కుక్క కాటుకు మందులు అందు బాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వర్షాల వల్ల నష్టపోయిన పంటల వివరాలు సేకరించి నివేదికను త్వరగా ఇవ్వాలని వ్యవసా య శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో ఎక్కడెక్కడ ఏయే పంట నష్టం జరిగింది ఎంత నష్టం జరిగింది అనే పూర్తి వివరాలు సేకరించి నివేదికను త్వరగా ఇవ్వాలని వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్‌ను ఆదేశించారు. వరి, జొన్న, పత్తి పంటలు నీట మునగటం జొన్న చేను పడిపోవడం జరిగిం దని, వ్యసాయ విస్త్రధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడి పంటనష్టం వివరాలు సేకరించాలని ఆదేశించారు. అచ్చుతాపూర్, చిన్న మందడి గ్రామంలో పర్యటించిన కలెక్టర్ వ్యవ సాయ అధికారులు వ్యవసాయ రుణం మాఫీ కానీ అర్హులైన రైతులనుండి అఫిడవిట్ ఆన్లైన్‌నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. రైతుల వివరాలు తీసుకోని తప్పులు లేకుండ వివరాలు ఆన్లైలో నమోదు చేయాలని సూచించారు. ఆర్డీఓ పద్మావతి, జిల్లా వ్యవసా యాధికారిగోవింద్ నాయక్, జిల్లా వైద్యా శాఖ అధకారి జయచంద్ర మోహన్, జి.సి.డి.ఒ శుభలక్ష్మి, వనపర్తి తహశీల్దార్ చాంద్ పాషా, పెద్దమందడి తహశీల్దార్ వెంకటేశ్వర్లు, యం.ఈ.ఓ శ్రీనివాస్ గౌడ్, శివశంకర్, ఎంపీడీఓలు తదితరులు ఉన్నారు.



పాఠశాలను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలి

◆ మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ
◆ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని ఎస్వీఎం డిగ్రీ కళాశాల సమీపంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద దరఖాస్తులు చేసుకున్న వారికి శిక్షణ కేంద్రాన్ని మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగ పరుచుకోవాలని ఈ పథకం కింద ప్రయోజనాలు పొందేందుకు రుణ గ్రహీతలకు డిజిటల్ ఐడి, పీఎం విశ్వకర్మ డిజటల్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ కాలంలో రుణ గ్రహీతలకు టైలరింగ్ పథకంకు సంభవించిన రూ.15,000 వరకు టూల్ కిట్ ప్రోత్సహకం అందిస్తుందని అన్నారు. వృత్తి శిక్షణ కేంద్రంలో 7రోజుల ప్రాథమిక శిక్షణ పూర్తి అయిన తర్వాత రోజుకు రూ.500 ఇవ్వడం జరుగుతుందని అన్నారు, 18 రకాల చేతివృ త్తులో, కార్పెంటర్, కుమ్మరి, గోల్డ్ స్మిత్, కమ్మరి, మేస్త్రీలు, చాప, చీపుర్లు, మొదలగు పనిచేసే వారికి ఈ పథకం వర్తింప చేస్తుందని, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సాంప్రదాయ హస్తకళలను కాపాడటం, చేతివృత్తుల వారికి వారి నైపుణ్యాలకు తోడ్పాటు అందించడం ద్వారా భారతదేశం యొక్క వైవిధ్యమైన సాంప్రదాయ హస్తకళల వారసత్వాన్ని కాపాడటంతో ప్రోత్సహించడంలో

–మిగతా4లో..

# అంత బోకాస్

◆ రైతుల లక్షల ఎకరాల పంట నష్టం ఏమైంది?
◆ పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులలో తట్టెడు మట్టి అయిన తీశారా?
◆ 9 నెలల పాలనలో ఒక్క అభివృద్ధి పని చేశారా?
◆ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** వర్షాలతో లక్షల ఎకరాలు పంటనష్టం వాటిల్లితే ప్రజలు బాధపడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశాన్ని పూలతో డెకరేషన్ చేసుకొని ప్రెస్ మీట్ పెడుతున్నారు అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. వనపర్తిలో ఆయన నివాసంలో విలేకర్ల సమావేశంలో మాటాడుతూ రైతులు లక్షల ఎకరాల నష్టపోయి బాధపడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉండి ముందు చోరవ లేకుండా ఉండడంవల్ల ఖమ్మం జిల్లా మొత్తం నీటి మునిగాల్సి వచ్చింది. ఒక యువ శాస్త్ర వేత్త ఓ సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా రోడ్డు మార్గంలోవర్షంలో చిక్కిపోయిన ఆమెను కాపాడలేని స్థితిలో ఉంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వ, ఇలాంటి పాలన నేను ఎప్పుడు చూడలేదు, గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డిముఖ్యమంత్రి ఉన్న సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా కూడా ఆనాడు పార్టీలను చూడకుండా విపత్తుల్లో ఉన్న సహాయం చేశాం. ఏనాడు కూడా రాజకీయాలు చేయలేదు అన్నారు. పాలమూరు రంగారెడ్డి లో తట్టెడు మట్టి అయినా ఎత్తారా...! గత ప్రభుత్వంలో ప్రాజెక్టుల మొదలుపెట్టి పనులు పూర్తి కావాల్సిన సమయంలో ప్రభుత్వం మారి ప్రాజెక్టు పనులు ఆగిపోయాయి, కనీసం మిగిలిపోయిన ఆ ప్రాజెక్టులలో ఒక నెల రోజుల్లో పనులు చేస్తే పూర్తి అయ్యే

–మిగతా4లో..

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

**మక్తల్,సెప్టెంబరు 03(ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని భూత్పూర్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లన్ని అస్తవ్యస్తంగా మారాయి. దీంతో గ్రామంలోకి రాకపోకలు నిలిచిపోయి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళ వారం గ్రామానికి చేరుకుని అక్కడ



వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

పరిస్థితిని, ప్రజల ఇబ్బందులను పరిశీలించారు. అసలే ముంపు గ్రామం, ఆపై వర్షాలతో గ్రామంలో జన జీవనానికి పూర్తిగా ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులకు త్వరలోనే పునరావాస కేంద్రం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్య క్రమంలో మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి చంద్రకాంత్‌గౌడ్, చెన్నయ్యగౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా వీర భద్రేశ్వర స్వామి కళ్యాణం

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** శ్రావణమాసం ముగింపు సందర్భంగా దామరగిద్ద మండలం క్యాతంపల్లి వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే డా.పర్ణికరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం లో పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం ఆలయ కమి టిసభ్యుల ఆధ్వర్యంలోఎమ్మెల్యే పర్ణికా



ఎమ్మెల్యేకు ఆశీర్వచనం ఇస్తున్న పురోహితులు

ఒడ్డిని సన్మానించారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులతో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు03 ప్రభాతవార్త:** శ్రావణమాసం ముగింపు అమావాస్యను పురస్క రించుకుని మంగళవారం యాద్గిర్ రోడ్‌లో గల అయ్యప్పస్వామి దేవాలయంలో భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు స్వామివారి మూలవిరాట్‌ను శరణు ఘోషలతో,వేదమంత్రాలతో పంచామృతాభిషేకం, చందన, భస్మ, కుంకుమ నెయ్యితో అభిషేకం, పుష్పాలకరణ, మహా మంగళహారతితో పాటు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, మిర్చి వెంకటయ్య, సైదప్ప, సూరి, మహిపాల్‌రెడ్డి, రవి, బట్టి బాల్‌రాజ్, అన్సార్ సుభాష్, మహిళలు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## సూగుర్‌లో సిఎంఆర్‌పిఎఫ్ చెక్కుల పంపిణీ

**పెబ్బేరు సెప్టెంబర్3 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం సూగుర్ గ్రామంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశం మేరకు గ్రామంలోని లబ్ధిదారులకు గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహ నాయుడు ఆధ్వర్యంలో బాధితులు గుణమోని లక్ష్మి, కురుమన్న, కటిక నవీన్, గొల్ల చిన్నమ్మ, నందీ శ్వర్, గొల్ల చంద్రమౌళి చెక్కులు పంపిణీ చేయించడం పట్ల కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. లబ్ధి దారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మన్యం, మేకల హుస్సేన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వర స్వామి పాదాల చెంతకు గంగమ్మ

**ఆత్మకూర్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** గడిచిన నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆత్మకూర్ పట్టణంలోని చర్ల పరమేశ్వర స్వామి పాదాల చెంతకు గంగమ్మ చేరుకుంది. భారీ వర్షాల మూలంగా ఎగువ ప్రాంతమైన అమరచింత తదితర గ్రామాలలో కురిసిన వర్షాలకు వరదనీరు భారీగా ఆత్మకూర్ చెరువుకు చేరడంతో పరమేశ్వర స్వామి పాదాల చెంతకు గంగమ్మ చేరుకుంది.



పరమేశ్వర స్వామి పాదాల చెంతకు చేరిన గంగమ్మ

గడిచిన కొన్ని సంవత్సరాలుగా పరమేశ్వర స్వామి దేవాలయంలోకి వరద నీరు చెరకపోవడం ప్రస్తుతం స్వామి చెంతకు గంగమ్మ చేరుకోవడంతో పట్టణ ప్రజలు ఆసక్తిగా తిలకించేందుకు బారులు తీరుతు న్నారు. పరమేశ్వర స్వామి పాదాల చెంతకు గంగమ్మ చేరడంతో భక్తులు అధిక సంఖ్యలో చేరుకుం టున్న సందర్భంగా చెరువు వద్ద ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా మున్సిపల్ పాలకవర్గం కానీ పోలీసు సిబ్బంది కానీ భద్రతా చర్యలు చేపట్టాల్సిందిగా పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మున్సిపాలిటీకి జెసిబి మిషన్ ఏర్పాటు చేయాలని వినతి

**కొత్తకోట సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీకి మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా గాని ప్రభుత్వం ద్వారా గాని వనపర్తి జిల్లా కలెక్టర్ చే అనుమతి తీసుకుని మున్సిపాలిటికి జెసిబి మిషన్ కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలని మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ కు మున్సిపల్ కౌన్సిలర్ల బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఖాజా మైనోద్దిన్, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్ లు వినతి పత్రం అందజేశారు. కొత్తకోట మున్సిపాలిటీ అద్దె జెసిబి మీద ఆధారపడి లక్షల రూపాయలు అద్దె చెల్లించి సరైన సమయంలో అద్దె జెసిబి మిషన్ అందు బాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని



మున్సిపల్ చైర్ పర్సన్‌కు వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్, కో ఆప్షన్ సభ్యుడు

గుర్తు చేశారు. అంతేకాకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి మూడు లేదా ఆరు నెలలకోకసారి పట్టణ ప్రగతి కార్యక్రమం నిర్వహించి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి జెసిబి మిషన్ల ద్వారా కంప తారు. చెట్లు పాత ఇండ్లు వార్డులలో కాలనీలలో పేరిగే అల్లంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రంచేసే వారిని ప్రస్తుతం పట్టణ ప్రగతిఫండ్ ఈ ప్రభుత్వంనిలిపివేయడంతో పిచ్చి చెట్లను తొలగించే అవకాశం కోల్పోయామని వెంటనే మున్సిపల్ ఫండ్ ద్వారా మున్సిపాలిటీకి జెసిబి మిషన్ కొనుగోలు చేసి వార్డులను శుభ్రం చేసి అభివృద్ధి చేయుటకు జేసిబి మిషన్ అందుబాటులో ఉంచాలని కోరారు.

## గ్యాస్ నర్సింహారెడ్డికి నివాళులర్పించిన ఎంపీ డీకే అరుణ, భరతసింహారెడ్డి

**గద్వాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** గద్వాలలో గ్యాస్ నర్సింహా రెడ్డి సేవలు మరువలేనివి అన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే డీకే భరత సింహారెడ్డిలు అన్నారు. మంగళవారం గద్వాలలోని ఎస్వీ ఈవెంట్ హాల్ లో నిర్వహించిన నర్సింహారెడ్డి దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన



చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డీకే కుటుంభంతో నర్సింహారెడ్డికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భవంతుడిని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు బండల వెంకట్ రాములు, విష్ణువర్ధన్ రెడ్డి, కుమ్మరి శ్రీనివాసులు, నర్సింహారెడ్డి కుమారుడు, సంజీవ్‌భరత్‌ద్వాజా, వెంకటేశ్వర్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని పాదయాత్ర

**అమరచింత సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలని అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు హనుమంతు నాయక్, కాంగ్రెస్ కార్యకర్త సూర్య నాయక్ మంగళవారం అమరచింత మండలంలోని చంద్ర నాయక్ తాండాలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాస దీక్షలతోచంద్రనాయక్ తాండలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంనుండి మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం వరకు 45 కిలోమీటర్లు పాదయాత్ర వెళ్లారు. ఈ సందర్బంగాహనుమంతు నాయక్‌మాట్లాడుతూ,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలని శ్రీ ఆంజనేయ స్వామికి కోరుకున్నానని అందువల్ల పాదయాత్ర ద్వారా శ్రీపడమటి



అమరచింత మండలంలోని చంద్ర నాయక్ తండా నుండి పాదయాత్రగా వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పాదయాత్ర ముగిస్తానని ఆయన అన్నారు.అలాగే శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో పాదయాత్ర చేసిన హనుమంతు నాయక్,సూర్యనాయక్‌లను మక్తల్‌ఎమ్మెల్యేవాకిటి శ్రీహరిశాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## కోయిల్‌సాగర్‌కు కొనసాగుతున్న వరద ఉధృతి

◆ 4 షెట్టర్లు తెరచి దిగువకు నీటి విడుదల

◆ తగ్గని కోయిలకొండ,అంకిళ్ళ వాగుల ప్రవాహం

◆ 31.7 ఫీట్లకు చేరిన నీటి నిల్వ

**దేవరకద్ర,సెప్టెంబరు03 ప్రభాతవార్త:** వర్షాలు కురుస్తుండటంతో జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌కు వరద ఉధృతి తగ్గడం లేదు. దీంతో మంగళవారం కూడ ప్రాజెక్టు 4 షెట్టర్లను ఫీటు ఎత్తు తెరచి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టుకు 13 షెట్టర్లు ఉన్నాయి.అందులో 4షెట్టర్లను తెరిచారు. అయితే ముందు జాగ్రత్తగా గత నెల 31న ప్రాజెక్టు 11 షెట్టర్లను తెరిచారు.అయితే నీటి ఉధృతి అలాగే ఉండటంతో అందులో 4 షెట్టర్లను అలాగే తెరచే ఉంచారు.రోజు రోజుకు ప్రాజెక్టులోకి వచ్చి చేరే నీటి ఉధృతి పెరుగుతుంది.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు.ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు 31.7ఫీట్లకు వచ్చి చేరింది. అయితే ప్రాజెక్టు నీటిమట్టం ప్రస్తుతం పూర్తి స్థాయికి చేరువలోఉంది. దీంతో ప్రాజెక్టు షెట్టర్లను సంబంధిత అధికారులు తెరచి నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తుడటంతో ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంకిళ్ళ,కోయిలకొండ పెద్దవాగుల నుండి నీరు ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో వచ్చి చేరడం కొనసాగుతూనే ఉంది. దీంతో ప్రాజెక్టులో త్వరగా నీటి స్థోమత పెరుగుతుంది. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది.జలసవ్వడి చూపరులను మంత్రముగ్దులను చేస్తుంది. ప్రాజె



కోయిల్‌సాగర్ ప్రాజెక్టు షెట్టర్లను తెరచి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

క్టు నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టులో కనుచూపు మేర నీరే కనిపిస్తుంది. ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో నీరు వచ్చి చేరిందని తెలుసుకొన్న పర్యాటకులు ప్రాజెక్టును చూడటానికి అధికసంఖ్య లో కోయిల్‌సాగర్‌ను చూడటానికి తరలివస్తున్నారు.

**తగ్గని బండర్‌పల్లి వాగు ప్రవాహం:** కోయిల్‌సాగర్ ప్రాజెక్టు షెట్టర్లను తెరువడంతో బండర్‌పల్లి వాగు ఉరకలేస్తుంది. వాగు నిండా నీరు వెళ్తుంది. బండర్‌పల్లి వద్ద పాత అంతర్జాతీయ రహదారిపై ఉన్న పాత వంతెనను చెక్‌డ్యాంగా మార్చారు. అంతేగాకుండా ఈ వాగు పై పలు చెక్‌డ్యాన్లను నిర్మించారు. దీంతో వాగు పరిసరగ్రామాలలో భూగర్భజాలలు బాగా పెరిగాయి. వాగు పరిసరాలలో దాదాపు 20 గ్రామాలు ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్ర,చిన్నచింతకుంట,నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలాలలో ప్రాజెక్టు పరిదిలోకి వస్తాయి. దీంతో ఈ గ్రామాలలో వాగు ప్రభావం బాగా కనిపించింది.

## అంటువ్యాధుల నివారణే లక్ష్యంగా పనిచేయాలి

**ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు**

**ఆత్మకూర్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** ప్రస్తుత వర్షాకాల సీజన్లో పట్టణంలో అంటువ్యాధుల నిర్మూలనే లక్ష్యంగా పురపాలక సిబ్బంది పని చేయాలని ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు వెల్లడించారు. మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని తొమ్మిదవ వార్డులో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల సీజన్లో వరద నీరు ఎక్కడికక్కడే నిలువ చేరడం మూలంగా అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని ఇందుకోసం పురపాలక సిబ్బందికి పట్టణ ప్రజల స్వచ్ఛందంగా సహాయ సహకారాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా పట్టణంలోని ప్రధాన వార్డులలో చేరిన మురుగునీటిని ఎప్పటికప్పుడు తొలగించేందుకు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నట్లుగా వారు వెల్లడించారు. ప్రధానంగా తొమ్మిదవ వార్డులో వరద నీరు అధికంగా చేరడం మూలంగా నీటిని తొలగించడమే



వార్డులో అంటువ్యాధుల నివారణ కోసం పిచికారి చేయిస్తున్న దృశ్యం

కాకుండా అంటువ్యాధుల నివారణ కోసం పురపాలక సిబ్బంది చేత పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కమిషనర్ తో పాటుగా వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు రామకృష్ణ, చెన్నయ్య, తబుస్సు బేగం తదితరులతో పాటుగా ఆశావర్కర్లు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో వర్షం పడితే చిత్తడే..చిత్తడి!

◆ పట్టించుకోని పాలకులు, అధికారులు..

◆ జలమయం అవుతున్న రహదారులు, ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**గద్వాల,సెప్టెంబర్3 ప్రభాతవార్త:** జోగుళాంబ జిల్లా కేంద్రంలోని 20వార్డులోని ముస్లిం, క్రిస్టియన్ కాలనీలో ప్రదాన రహదారులు వర్షం పడితే చిత్తడి, చిత్తడి అవుతున్నాయని వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.20వ వార్డులోని ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల ఉన్న క్రిస్టియన్, ముస్లిం, కాలనీవాసులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కాలనీలో మెకానిక్ షాపులు ఉండడంతో ప్రతి రోజు వందలాది మంది ప్రజలు వాహనాల యజమానులు వివిధ పనుల కోసం వస్తుంటారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఎడమ వైపు ప్రభుత్వ ఆసుపత్రి వెంట సర్వీస్ రోడ్డు రైల్వే ట్రాక్ వరకు వేయాల్సి ఉండగా సగం రోడ్డు మాత్రమే వేషారని కాలనీ వాసులు,వివిధ వ్యాపారాలు నిర్వహించే వ్యక్తులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలనీలో చర్చి, మసీదుకు ఉండటంతో ప్రతి రోజు వందల మంది ప్రార్ధనలు చేసేందుకు వస్తుంటారు.రోడ్లు గుంతలు పడిఉండటంతో ప్రజలు, వాహనాలు



జిల్లా కేంద్రంలోని 20వ వార్డులోని ముస్లిం, క్రిస్టియన్ కాలనీలోని రహదారుల దుస్థితి

నడిపే వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పట్టణం లో అనేక కాలనీలలో ప్రజలు ఎక్కువగా తిరుగని చోట సిసి రోడ్లు వేషారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కొన్ని కొత్త కాలనీలలో ప్లాట్ల ధరలు పెంచుకునేందుకు కౌన్సిలర్లు అధికారు లు, కుమ్మక్కు అయి ఉత్త ప్లాట్లు ఉన్న చోట సిసి రోడ్లు వేశారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. పాలకులు, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి 20 వ వార్డు పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి వెనుకాల ఉన్న ముస్లిం క్రిష్టియన్ కాలనిలో సిసి రోడ్లు, మురికి కాలువలు నిర్మించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## సమస్యల పరిష్కారంలో అధికారులు వైఫల్యం

**అమరచింత సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** అమరచింత మండలం కొంకలోని పల్లి సమస్యల పరిష్కారంలో వైఫల్యం పై సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీఓ ఆఫీసులో సంబంధిత అధికారికి వినతి పత్రం సమర్పించారు. సిపిఐ అమరచింత మండల కార్యదర్శి అబ్రహం, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్ మాట్లాడారు. గ్రామంలో మంచినీటి పథకం మోటార్ కాలిపోయిన బాగు చేయలేదన్నారు. 4,5 వార్డుల్లో డ్రైవింగ్ లేక వర్షానికి మురుగు, వరద నీరు ఇండ్లలోకి వస్తున్న చర్యలు లేవన్నారు. ప్రతి వార్డులో సిసి రోడ్ల అవసరం ఉన్న నిర్మించడం లేదన్నారు. విద్యుత్ లో ఓల్టేజ్ సమస్య ఉన్న తీర్చటం లేదన్నారు. మురుగుదొడ్లు నిర్మించుకొని రెండేళ్లయిన ఇంతవరకు బిల్లులు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. వాటర్ స్కీమ్ ట్యాంక్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలన్నారు. మంచినీటి



సమస్య తీర్చాలన్నారు. దోమల బెడద తో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఫాగింగ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు కొత్త ఆసరా పింఛన్లు మంజూరు చేయాలన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్, నాయకులుఅంజి,కృష్ణయ్య,ఏరాములు, బాలరాజు పాల్గొన్నారు.

## ఘనంగా హెడ్ కానిస్టేబుల్‌కు వీడ్కోలు

**ఖిల్లాఘణపురం సెప్టెంబర్3 ప్రభాతవార్త :** మండలంలో గత ఆరు సంవత్సరాలుగా ఎస్ బి. హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జానకి రాములు గత నెల 31 న పదవీ విరమణ పొందారు. ఈ సందర్బంగా ఘణపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల ప్రెస్ క్లబ్ వారి ఆధ్వర్యంలో, పోలీస్ వారి ఆధ్వర్యంలో మంగళవారం శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎస్సై నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు పదవి విరమణ సర్వసాధారణమని వారు తమ విధి నిర్వహణలో చేసిన మంచి పనులను ఆయా మండల పరిధిలో గ్రామాలలోని ప్రజలు గుర్తుంచుకుంటారని ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రతి ఒక్కరికి వారి వారి పరిధిలో తగు న్యాయం జరిగేలా ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో యేసయ్య నాగరాజు, శ్రీనివాస్ గౌడ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అన్ని పత్రికలకు చెందిన పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

## 3 లక్షల ఎల్‌ఓసి కాపీని అందించిన ఎమ్మెల్యే

**ఇటిక్యాల సెప్టెంబర్3 ప్రభాతవార్త :** అలంపూర్ మండలం లింగన్‌వాయి గ్రామానికి చెందిన వరలక్ష్మి ఆపరేషన్ కొరకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు 3 లక్షల ఎల్‌ఓసి కాపీని ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, రఘురెడ్డి, సిద్దు, దిలీప్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



ఎల్‌ఓసి కాపీని అందిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

## ఆశ్రమ పాఠశాలలో సమస్యల వెల్లువ

**-ధర్మ స్వరాజ్ నియోజకవర్గ ఇన్‌చార్జి సాయిమహారాజ్**



విద్యార్థులతో సమస్యలు తెలుసుకుంటున్న ధర్మ స్వరాజ్ పార్టీ నాయకులు

**అచ్చంపేట, సెప్టెంబర్03 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ పాఠశాలలో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చేస్తూ విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆశ్రమ పాఠశాలలో అన్ని సమస్యలే వెల్లువెత్తుతున్నాయని ధర్మస్వరాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సాయి మహారాజ్ అన్నారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గంలోని సిద్దాపూర్ గ్రామంలో ఉన్న గిరిజన ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు తాగడానికి తాగునీరు, శుభ్రత పర్చుకోవడానికి నీరు లేకపోవడం విడ్డూరకరంగా మారిందని ఆయన పేర్కొన్నారు.పాఠశాల గదుల్లో లైట్స్, ఫ్యాన్లు, టాయిలెట్స్ లేవని, విద్యార్థులకు విద్యనందించే ఉపాధ్యా యులు ఫిజిక్స్, హిందీ సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు లేకపోవడంతో ఆ విద్యార్థులు ఆ సబ్జెక్టుల్లో వెనుకబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజన ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారి డీఈఓగతంలో ఈ పాఠశాలను సందర్శించినప్పటికి సమస్యలు పరిష్కారం కాలేదని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట మండల నాయకులు వీరయ్య, భాస్కర్, శేఖర్, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఎట్టకేలకు కరుణించిన వరుణుడు

**భూత్పూర్,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో గడిచిన నాల్గు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వాన వెలిసింది.మంగళవారం వరుణుడు కరుణించడంతో ప్రజలు,రైతులు ఊపరి పీల్చుకుంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.అల్ప పీడన ప్రభావంతో ఏర్పడిన తుఫాన్ వల్ల ఎండిన చెర్వులు,కుంటలు నిండి నిండు కుండల్లా దర్శనమిస్తున్నాయి.చెర్వులు,చెక్‌డ్యాంలు నిండి అలుగు పారాయి.భూత్పూర్ మండలంలోని పలు చెర్వులు,కుంటలకు గండ్లు పడి రోడ్లపై వరదనీరు మూడగుల ఎత్తుపై ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది.వెల్కిచర్ల-మద్దిగట్ల మధ్య రోడ్డు,శేర్పలి కోమటికుంట చెర్వు,అమిస్తాపూర్‌కు సమీపంలోని నాందారి చెర్వుకు గండ్లు పడ్డాయి.మండలంలోని పోతుల మడుగుకు సమీపంలోని గోపన్నపల్లె మధ్య కల్వర్టుపై మూడగుల ఎత్తులో వరదనీరు ప్రవహించడంతో పోతులమడుగు, గోపన్నపల్లెల మధ్య రాకపోకలకు అంతరాయ మేర్పడగా దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్,తహశీల్దార్ రాజులు స్వయంగా గోపన్నపల్లె కల్వర్టు వద్దకు వెళ్లి ప్రజల్ని అప్రమత్తం చేసి దాటించారు. గ్రామస్తులకు తగిన తాగునీటి సరఫరా,రేషన్ సరుకుల సరఫరా చేయాలని,బ్రిడ్జినిర్మాణానికిప్రపోజల్స్ సిద్ధం చేయాలని ఎమ్మెల్యే జీఎంఆర్‌సంబధిత ఇంజినీర్‌ను ఆదేశించారు.మొత్తం మీద నాలుగురోజులుగా ఎడతెరిపిలేకుండాకురిసిన వర్షం మంగళ వారంతో మంగళం పాడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## రూ.2501 ధర పలికిన కింటాల్ ఆముదాలు

**దేవరకద్ర,సెప్టెంబరు03 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు మంగళవారం రైతులు 144 కింటాళ్ళ ఆముదాలను విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్ కు రూ.6000 ధర పలికింది.అతి తక్కువగా రూ.5900 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## రెండు బైకులు ఢీ : ఒకరికి గాయాలు

**పెబ్బేరు సెప్టెంబర్3 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో మంగళవరం రోజు ఉదయం రెండు బైకులు ఢీ కోన్నాయి. ఢీ కొన్న ఘటనలో గుద్దని వ్యక్తి పరారయ్యాడు రాంపురం గ్రామానికి చెందిన గొల్ల కురుమన్న కు కాలు విరిగింది. పరిస్థితి విషమంగా ఉందని మహబూబ్‌నగర్ ఎస్వీఎస్ హాస్పిటల్‌కు తరలించినట్లుగా కుటుంబ సభ్యులు తెలియజేశారు. వ్యక్తి ఆచూకీ కోసం సిసి కెమెరాలు వెతుకుతున్నామని పెబ్బేరు ఎస్సై సిహెచ్ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## విద్యార్ధులకు ప్లేట్లు పంపిణీ

**పెబ్బేరు సెప్టెంబర్3 ప్రభాతవార్త:** పెబ్బేర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్ధులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసిన పెబ్బేర్ మూడవ వార్డ్ కౌన్సిలర్ మంద అక్కమ్మ విద్యార్ధులు ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తు చేరుకోవాలని ఆమె వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాఎంఈఓ జయరాములు,ఉపాధ్యాయులు కేశవులు, నాయకులు తిమ్మన్న గారి ఆములు, వెంకటేష్, పెద్ది రాములు సాయి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5న శ్రీకురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాల టెండర్లు

**చిన్నచింతకుంట,సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** జిల్లాలో పేరుగాంచిన పుణ్య క్షేత్రాలలో ఒకటైన శ్రీ కురుమూర్తి స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కార్తీక మాసంలో ప్రారంభం కానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో వివిధ వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ఆసక్తి ఉన్న వారిచే టెండర్లను ఈనెల 5న శ్రీ కురుమూర్తి స్వామి అన్నదాన సత్రంలో నిర్వహిస్తున్నట్లు ఆయల ఈఓ మదనేశ్వర్‌రెడ్డి తెలిపారు. స్వామివారి జాతర నెల రోజులపాటు కొనసాగనుంది. ఈ బ్రహ్మోత్సవాలలో టెంకాయల విక్రయం, తలనీలాల సేకరణ, స్వామివారి లడ్డు, పులిహోర ప్రసాద విక్రయం, పూలపూలదండలు, పూజా సామాగ్రి, వాహనపూజా సామాగ్రి అమ్మకం, దుకాణదారులకు విద్యుత్‌లైటింగ్, వసతి కల్పన హక్కు, రంగులరాట్నం, ఎగ్జిబిషన్ ఏర్పాటు హక్కుకై ఆసక్తిఉన్న పాటదారులు ఈబహిరంగ వేలంలో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9701644244 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఈఓ తెలిపారు.

## మహిళల రక్షణ కోసమే షీటీం

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** మహిళల రక్షణ కోసమే షీ టీం పోలీసులు అని షీ టీం పోలీసులు బాలరాజు అన్నారు. మంగళవవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ స్కూల్లో షీటీం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్బంగా షీటీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, సమీనా మాట్లాడుతూ మహిళలు రక్షణకు షీటీం ప్రత్యేకంగా పని చేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురి చేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో,బస్టాప్ ఇతరనిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నంబర్ 8712670398కులేదా 100కుడయల్ కాల్‌చేయాలన్నారు. కార్యక్రమంలోషీటీమ్‌పోలీసులు,ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రులపై దాడి పిరికి పంద చర్య

**మహ్మదాబాద్,సెప్టెంబరు 03 ప్రభాతవార్త :** ఖమ్మంలో మాజీ మంత్రుల కాన్వాయ్‌పై దాడి చేయడాన్ని మాజీ జడ్పీటిసి మండల పార్టీ అధ్యక్షులు తీవ్రంగా ఖండించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మున్నేరువాగు వచ్చి ఖమ్మం పట్టణాన్ని అతలాకుతలం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. 9 మంది మున్నేరు వాగులో కొట్టుకుని పోతుంటే ఆ జిల్లాకు చెందిన మంత్రులు, ప్రభుత్వం కానీ ఎలాంటి సాయం చేయలేదు. అక్కడ ఉన్న జెసిబి డ్రైవర్ ప్రాణాలకు తెగించి వాళ్లను కాపాడారు. మూడు రోజులుగా టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వాళ్లకు అండగా ఉండి వాళ్లకు ఆహారం గాని మంచి నీళ్లు గాని అందిస్తూ వాళ్లకు సాయం చేస్తున్నారు. ఈ కాంగ్రెస్ కార్యకర్తలు గాని నాయకులు గాని ఎవరూ కూడా అక్కడ ఉన్న వాళ్లకు సాయం చేయలేదు. నేడు ప్రతిపక్ష నాయకులుగా మాజీ మంత్రులువారి దగ్గరకునిత్యావసర సరుకులు ఆహారం అందించి వాళ్లనుపరామర్శించడానికి పోతే కాంగ్రెస్‌గుండాలు మాజీ మంత్రులపైదాడి చేయడాన్ని మేము ఖండిస్తున్నామని అన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్ రిజిస్ట్రేషన్

**- సద్వినియోగం చేసుకోవాలి: ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి**

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్03, ప్రభాతవార్త :** డిగ్రీ కళాశాలలో 2024-25 ప్రవేశాలకుగానూ నేటి నుంచి ఈనెల 9వరకు స్పెషల్ డ్రైవ్ ఫేజ్ రిజిస్ట్రేషన్ నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ ఎంవీఎస్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, తెలంగాణ రాష్ట్ర హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ లింబాద్రి ఆదేశాల మేరకు డిగ్రీ ప్రవేశాల కోసం అభ్యర్థులు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా రూ.400చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, అదేవిధంగా వెబ్ ఆప్షన్స్ కూడా ఈనెల 9వరకు పెట్టుకోవచ్చని తెలిపారు. 11న సీట్ అలాట్‌మెంట్, అలాగే 13వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు.

# కుక్కలు బాబోయ్..

- జడ్చర్లలో విచ్చలవిడిగా శునకాల స్వైరవిహారం
- నిత్యం ఏదో ఒక ప్రాంతంలో దాడులు
- ఏ కాలనీలో చూసిన పదుల సంఖ్యలో దర్శనం
- భయాందోళన చెందుతున్న తల్లిదండ్రులు
- ఏబీసీ సెంటర్ ఏర్పాటుతో తీరనున్న సమస్య



**జడ్చర్ల, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:** పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడా చేసినా కక్కలు పదుల సంఖ్యలో దర్శనమిస్తున్నాయి. కాలనీల్లో పిల్లలు, ద్విచక్ర వాహనదారులు వెళ్లేవారివెంట పరుగులు తీస్తున్నాయి. గుంపులుగుంపులుగా తిరుగుతూజనాల్లో భయాందోళనకు గురి చేస్తున్నాయి. పాదచారులు అయితే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని నడవాల్సి వస్తున్నది. ఎప్పుడు ఏక్కడ ఏ ప్రమాదం జరుగుతుందో అంటూ చిన్నారులు, తల్లిదండ్రులు ఆందో ళన చెందుతున్నారు. అయితేశునకాల సంఖ్యక్రమంగా పెరుగు తుండడంతోమరింత ఇబ్బందిగా మారింది. అయితే జడ్చర్ల మున్సి పాలిటీలోఏబీసీ సెంటర్ ఏర్పాటు చేస్తే సమస్య తీరనున్నట్లు తెలుస్తున్నది.

**చిన్నారుల విషయంలో జాగ్రత్తలు అవసరం :** కుక్కల దాడిలో చిన్నారులకు గాయాలు..వీధి కుక్కల దాడిలో విద్యార్థికి గాయాలు ఇలాంటి వార్తలు నిత్యం వింటూనే ఉన్నాం..అయినా అధికారుల్లో చలనం లేదు.. కుక్కలు అనగానే ఇప్పుడు భయం పుట్టుకొస్తున్నది. జడ్చర్ల మున్సి పాలిటీలో శునకాలతో జనాలు ఇబ్బంది పడతున్నారు. పట్టణంలో పదుల సంఖ్యలో గుంపులుగా కుక్కలు సంచరిస్తూ జనాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పిల్లలను బయటికి పంపాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారు. ఆడుకోవడానికి, కిరాణం దుకాణాలకు చిన్న పిల్లలను పంపడానికి సైతం భయపడుతున్నారు. ఇప్పటికేచాలాసార్లు కుక్కల దాడిలో గాయపడ్డ ఘటనలు ఉన్నాయి. అయితే చాలా వరకు ప్రాణనష్టం జరిగేంత సంఘటనలు చోటుచేసుకోలేదు. అయితే పిల్లల విషయంలో తల్లిదండ్రులు సైతం జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. పిల్లలను ఒంటరిగా బయటకు పంపకుండా ఉంటే మంచిది. ఇటీవల జరిగిన పలు సంఘటనల్లో పిల్లలు వెళ్తున్న సందర్భంలోనే శునకాలు దాడి చేసినట్లు సీసీ పుటేజీల్లో కూడా రికార్డ్ అయింది. మున్సిపల్ అధికారులు వీధి కుక్కలను తరలించాలని కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యంచేసుకుని కుక్కల బెడదనుతొలగించాలని పట్టణవాసులు కోరుతున్నారు. శునకాలకు ఆపరేషన్ నిర్వహించి వాటి ప్రొడక్షన్ నిలిపివేస్తే సమస్యకు చెక్ పడుతుందని నిపుణులు చెబుతున్నారు.



కాలనీల్లో కుక్కల స్వైరవిహారం

### ఏబీసీ సెంటర్ ఏర్పాటుకు చర్యలు



జడ్చర్లలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్ లేదు, అందుకే శునకాలను కంట్రోల్ చేయడం సాధ్య పడడంలేదు. సెంటర్ ఏర్పాటుకు రూ.35లక్షల వరకు ఖర్చు అవుతుంది. తదుపరి జరిగే మున్సిపల్ సమావేశంలో ఏబీసీ సెంబర్ ఏర్పాటుకు బడ్జెట్ పడుతాం. అనంతరం వాటిని కంట్రోల్ చేయడానికి అవకాశం ఉంటుంది.

- రాజయ్య, మున్సిపల్ కమిషనర్, జడ్చర్ల

# బస్టాండ్ లేక ప్రయాణీకులకు తప్పని తిప్పలు

**మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాల నుండి వేచి చూస్తున్న ప్రజలు**

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 03 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాల నుండి వేచి చూస్తున్నా బస్టాండ్ నిర్మాణం చేపట్టడం లేదు. స్థానిక ఎన్నికలప్పుడే మాత్రమే ప్రచారంలోకి తీసుకొస్తున్నారు తప్ప ఆ తర్వాత పలు కారణాలు చూపుతూ బస్టాండ్ నిర్మాణం జాప్యం చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామస్తులకు బస్టాండ్ వెల్లువెత్తుతున్నాయి. గ్రామస్తులకు బస్టాండ్ లేక వానాకాలంలో ప్రయాణించే ప్రయాణీకులు ఎక్కడికి వెళ్లి నిల్చోవాలో తెలియక తడిసి ముద్ద అయిపోతున్నారు. ఎండాకాలంలో ఎండ తీవ్రతకు తట్టుకోలేక నిల్చోడానికి చుట్టుపక్కల ఉన్న పండ్ల బండ్లవద్ద షాపుల వద్దనీడ కోసం వెతుక్కుంటున్నారు. బస్సుల కోసం గంటల కొద్ది వేచిఉండాల్సి వస్తుందని, కనీసం 5 నిమిషాలు ఎక్కడ కూర్చువాలో తెలియక మండల కేంద్రానికి వచ్చి ప్రయాణించాలంటేనే జనాలు వణికిపోతున్నారు. ప్రతినిత్యం వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చి జిల్లా కేంద్రాలకు, పట్టణాలకు, చుట్టు పక్కల గ్రామాలకు వెళ్లాలంటే బస్సులు, వాహనాల కోసం గంటల తంబడి నిల్చోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజల యోగక్షేమాలు, అవసరాలు పట్టించుకోనిప్రజా ప్రతినిధులు తీరుపై ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చొరవ చూపి బస్టాండ్ లేదా బస్ షెల్టర్ అన్నా నిర్మాణం చేస్తే మండల ప్రజలకు ప్రయాణీ కులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అబిప్రాయపడుతున్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు బస్సు ప్రయాణానికి వచ్చే ప్రజలకు, ప్రయా ణీకులకు మూత్రశాలలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు మాత్రంవారి బాధలు వర్ణనాతీతం. ఇప్పటికైనా ప్రభుత్వం మండల కేంద్రంలో అనువైన స్థలంలో మూత్ర శాలలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



బస్సు కోసం రోడ్డుపైన ఎదురుచూస్తున్న ప్రయాణీకులు

# వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన సిపిఎం బృందం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** భారీ వర్షాలతో కుదేలవుతున్న రైతన్నను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, అంజిలయ్యగౌడ్ బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలోని బొమ్మనుపాడు గ్రామ శివారులో నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం నారాయణపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూటికి 60% పైగా రుణమాఫీ అందని రైతులపాలిట అధిక వర్షం, వరద ముంపులతోపంటలు నష్టపోయి అన్నదాత కుదేలయ్యాడని ఆందోళన వ్యక్తం చేశారు. మూడు రోజులపాటు కురిసిన భారీ వర్షాలతో అపారమైన నష్టం జరిగిందని అన్నారు. గ్రామానికి చెందిన రైతులు ఒగ్గు బాలప్పనారండ్, నర్సింలు, పొలాలలో పర్యటించి పరిశీలించారు. ఎకరాకు రూ. 25వేల నుండి రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టిన పెట్టుబడి కళ్లముందే పంట కొట్టుకుని పోతుంటే ఏమి చేయలేని దుస్థితి అన్నారు. అనంతరంజిల్లావ్యవసాయ అధికారికివినతి పత్రం అందజేశారు. సిపిఎం నాయకులు బొమ్మన్‌పాడు, బాలరాం, కాశప్ప, సుదర్శన్‌లు ఉన్నారు.



పంటలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

## కేఎల్ఐ కాల్వలను పరిశీలించిన ఈఈ

**వెల్దండ, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని చెర్కూర్ వద్ద కేఎల్ఐ డీ-82 కాల్వలను ఈఈ శ్రీకాంత్‌తో పాటు డీఈలు కాల్వ వెంట పర్యటిస్తూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ శ్రీకాంత్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు కాల్వల వెంట తిరిగి పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అక్కడకక్కడ రైతులు తమ పొలాలను దాటడానికి కాల్వలను పూడ్చి రోడ్లను వేసుకున్నారని, అట్టి వాటిని తొలగించి కాల్వలో నీరు సాఫీగా సాగనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కేఎల్ఐ మిడ్జిల్, జీడిపల్లి, కుర్మిద్ద గ్రామాల వద్ద తెగిపోయాయని, వాటిని పూడ్చి పనులు పూర్తైన వరకు సాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో డీఈలు దేవన్న, సమ్మయ్య, ప్రాజెక్టు మేనేజర్ వెంకట్రావుతోపాటు కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, గోపాల్‌నాయక్ ఉన్నారు.

## నిరాశ్రయులైన పేదలందరికి ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేయాలి

**బిజినపల్లి, సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** ఎడతెరిపి లేని ముసురు వానలకు కూలిన ఇండ్ల బాధితులందరికి పక్కాఇల్లు మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బిజినపల్లి మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో నాలుగు రోజులుగా కురిసిన కూలిపోయిన ఇండ్ల బాధితులందరికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పక్కా ఇండ్లు మంజూరు చేయాలని మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా పాక్షికంగా కూలిపోయిన వారికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. నిత్యావసర వస్తువులు అందించాలన్నారు. ఇండ్లు కూలిపోవడంతో మట్టిలో కూరుకుపోయి నష్టపోయిన వారందరికి తక్షణమే నిత్యావసర సరుకులు అందజేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ముసురు వానలకు ధ్వంసమైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసరాలను బాగు చేయడంతో పాటు ఫాగింగ్ చేపట్టాలని తెలిపారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, కాశిరెడ్డి, చంద్రారెడ్డి, రవిందర్‌రెడ్డి, లక్ష్మయ్య, నాగిరెడ్డి, దామోదర్ ఉన్నారు.

## 60 పందుల అపహరణ : పోలీసులకు ఫిర్యాదు

**వెల్దండ, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి రుద్రాక్షల యాదయ్యకు చెందిన 60 పందులు అపహరణకు గురయ్యాయని మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐకురుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దండ గ్రామ పంచాయతీ రోడ్డు నుంచి కొత్త గ్రామానికి వెళ్లే దారిలో పోచమ్మ ఆలయం సమీపంలో రుద్రాక్షల యాదయ్యకు చెందిన దొడ్లో 120 పందుల్లో 60 పందులు ఈ నెల 01న కనిపించకపోవడంతో చుట్టు ప్రక్కలవెతికినదొరకలేదు. దీంతోపోలీసులకుఫిర్యాదుచేసినట్లుఎస్ఐ పేర్కొన్నారు.

## గణేష్ మార్గ్‌ను పరిశీలించిన అధికారుల బృందం



గణేష్ మార్గ్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు03 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మధుమోహన్, డీఎస్పీ నల్లపు లింగయ్య ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారుల బృందం మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని గణేష్ మార్గ్‌ను పరిశీలించారు. ముందుగా పాత బస్టాండ్ నుంచి మహంకాళి వీధిగుండా దూల్‌పేట, మాసుమల్లి, దర్గా, శివాజీ నగర్, సరాఫ్ బజార్, సెంటర్ చౌక్, సుభాష్‌రోడ్డు మీదుగా గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసే కొండారెడ్డిపల్లి చెరువు వద్దకు వెళ్లి చెరువు వద్ద పరిస్థితులను పరిశీలించారు. గణేష్ మార్గ్‌లో ఒకటి రెండు చోట్ల ఇరుకుదారి ఉండటం, కొన్నిచోట్ల విద్యుత్ వైర్లు కిందకు ఉండటం, మాసుమల్లి దర్గా వద్ద శివాజీ నగర్ మసీదు వద్ద పోలీస్ భద్రతపై డీఎస్పీ లింగయ్య పర్యవేక్షణ చేశారు. శివాజీనగర్ రోడ్డు మరమ్మతు విషయంలో మున్సిపల్ అధికారులతో డీఎస్పీ ఆర్డీఓ చర్చించారు. సరాఫ్ బజార్ వద్ద తాగునీటి వసతి కల్పన గురించి అధికారులకు సూచనలు చేశారు. చివరగా కొండాంరెడ్డిపల్లి చెరువు వద్ద బారికేడ్లను, క్రేన్లను ఎక్కడ వైపు ఏర్పాటు చేస్తే అనుకూలంగా ఉంటుందని అధికారులతో సమాలోచనలు చేశారు. ఆయా ఏర్పాట్ల గురించి నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి డిఈ రాములు, మున్సిపల్ కమిషనర్ సునిత, ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఈ మహేష్, డీఎల్పిఓ సుధాకర్‌రెడ్డి, నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## త్వరితగతిన కాలువ గండిని పూడ్చండి

**■ స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్**



పంటలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 03 ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు రెండు రోజుల క్రితం మండల కేంద్రంలోని ఊరచెరువు నుండి మద్దూరు చెరువుకు వెళ్లే గొలుసుకట్టు కాలువ గండిపడడంతో సమీప వరి పంటలు నీట మునిగాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ కాల్వకు గండిపడిన ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. సమీప రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి ఒత్తిడి కారణంగాగండిపడిందని ఇలాంటివి మరల జరగకుండా ఇరిగేషన్ అధికారులు పకడ్బందీగా మరమ్మతులు చేపట్టాలని నీటి పారు దల శాఖ అధికారుల పర్యవేక్షణ ఉండాలని రైతులు కోరారు. కాలువలలో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలతో నిండి ఉన్నాయని దీని కారణంగానే వరద నీరు ముందుకు వెళ్లలేక కాల్వలు గండి పడుతున్నాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు కాలువల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని రైతన్నలు కోరుతున్నారు. అడిషనల్ కలెక్టర్ వెంటతహసిల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, ఎంపిఓ అనిల్‌కుమార్, ఆర్ఐ శశికిరణ్, రాజకీయ పార్టీ నేతలు, రైతన్నలు ఉన్నారు.

## ఓటరు మర్జింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**■ వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలు ఓటరు మర్జింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం పాన్‌గల్ మండలం అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ మర్జింగ్ ప్రక్రియను పరిశీలించారు. అసెంబ్లీ ఎలక్టరల్ రోల్ నుండి మర్జింగ్ చేసి గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా ఎలక్టరల్ రోల్ తయారు చేయాలని, ఒక కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే వార్డులో ఓటు వినియోగించుకునే విధంగా జాబితా ఉండాలని సూచించారు. అందువల్ల మర్జింగ్ ప్రక్రియ చాల జాగ్రత్తగా చేయాలని సూచించారు. సెప్టెంబర్ 6వ తేదీన అన్ని పోలింగ్ స్టేషన్ లో ఎలక్ట రోల్ జాబితా ప్రదర్శించాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో రిజిస్టర్లు, స్టాక్ పరిశీలించారు. పిడిడి ఆర్డిఏ ఉమాదేవి ,ఎంపీడీఓ కోటేశ్వరావు, ఎంపీఓ ,సిడిపిఓ తదితరులు వెంట ఉన్నారు.

## ఘనంగా ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** సినిమా హీరో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత హౌసింగ్ బోర్డ్ లోని యువకులు రక్తదానం శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఇలా కేంద్రంలోని పాత హౌసింగ్ బోర్డులో టీ కొట్టు నిర్వహి స్తున్న యువతి యువకులు రక్తదానం చేశారు. నిర్వాహకులు బలరాం, వీకే శేఖర్, ఎండి షరీఫ్‌ఆధ్వర్యంలో రక్తదానశిబిరం ఏర్పాటుచేశారు. తాయన్న, వీకే శేఖర్, కే. ఆశోక్, తిరుమలేష్, శ్రీకాంత్ లతో పాటు మరో 40 మంది యువకులు రక్తదానం చేశారు.



పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని రక్త దానం చేసిన యువకులు

# కళ్యాణలక్ష్మీ పేదింటి బిడ్డలకు వరం

**■ కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం : అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**అచ్చంపేట, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేదింటి బిడ్డలకు ఓ వరమని, ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుల కుటుంబాలకు అండగా నిలిచి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందించారు. నియోజకవర్గంలోని 8మండలాలకు సంబంధించిన 250మంది లబ్దిదారులకు చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటిలో ఆడపిల్లలు పుడితే పెళ్లిళ్లు చేయడానికి నానా అవస్థలు పడుతున్న తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం అండగానిలిచి మేనమామ కానుకగా లక్ష నూటపదాహర్లను కళ్యాణలక్ష్మిపథకం క్రింద అందజేస్తూ పేదింటి తల్లిదండ్రులకు అండగా నిలుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు చికిత్సలు చేయించుకునే స్థోమత లేని వారికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నాణ్యమైన కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుంద న్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలన అందజేస్తూ నియోజకవర్గప్రజలకు త్వరగా చెక్కులనుమంజూరు చేసి అచ్చంపేట నియోజకవర్గ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఆర్డీఓ మాధవి, ఆయా మండలాల తహసీల్దార్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

## వాకిటి శ్రీహరి అన్నసేవా సమితి ఆధ్వర్యంలో ఫ్యాన్ల వితరణ

**■ విద్యాలయాల అభివృద్ధికి కలిసి రావాలి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బోయ రవికుమార్, ఇతర కాంగ్రెస్ బృందం సమిష్టిగా సేవా గుణాన్ని చాటుకున్నారు. వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి పేరిట ఎమ్మెల్యే చేతుల మీదుగా బిసి బాలుర గురుకులానికి 20 సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. గత నెల ఆగస్టు 14వ తేదీన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బిసి గురుకులంలో నిద్ర చేయగా విద్యార్థులు ఫ్యాన్లు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాజాగా మక్తల్ టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఫ్యాన్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు అందరు కలిసి బిసి గురుకుల విద్యార్థులకు ఫ్యాన్లు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాగే మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా ఉన్నతస్థాయి లోనివారు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నేతలులక్ష్మారెడ్డి, కట్టా సురేష్‌గుప్తా, గణేష కుమార్, ఆనంద్‌గౌడ్, చంద్రకాంత్‌గౌడ్, బోయ వెంకటేష్, కట్టా వెంకటేష్, సాయి ఫైనాన్స్, శ్రీను, నూరుద్దీన్, హుసుముద్దిన్, సాదిక్, ఫయాజ్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, బోయ నర్సింహ, మెకానిక్ రాము, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఫ్యాన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన సెంట్ అగ్నెస్ స్కూల్ విద్యార్థులు

**జడ్చర్ల, సెప్టెంబర్03 ప్రభాతవార్త:** క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్చర్ల పట్టణంలో అండర్-17 విభాగంలో అన్ని పాఠశాలలకు సంబంధించిన విద్యార్థిని, విద్యార్థులకు జడ్చర్ల పవర్ ప్లే మల్టీ స్పోర్ట్స్ ఏరినా వారి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 16బాల బాలికల జట్లు పాల్గొని తమ ప్రతిభను కనబర్చారు. సెంట్ అగ్నెస్ పాఠశాల ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొని బాలురవిభాగంలో విన్నర్స్‌గా నిలిచారు. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబర్చిన ఇంగ్లీష్ మీడియం విద్యార్థి అరుణ్ కుమార్ ఉత్తమ క్రీడాకారుడు అవార్డును దక్కించుకున్నారు. టోర్నీలో గెలుపొందిన క్రీడాకారులను ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, రాష్ట్ర సెగ్విన్స్ స్కిల్స్ డెవలప్‌మెంట్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి విజేతలకు బహుమతులను అందించారు. బహుమతులు పొందిన విద్యార్థులను సెంట్ అగ్నెస్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మేరి ఇందిరరాణి, ఉపాధ్యాయబృందంవిద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం

## లక్ష్యసాధన ధ్యేయంగా అభ్యసన సాగించాలి

**■ నోడల్ అధికారి వెంకటరమణ**

**బిజినపల్లి, సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** విద్యార్థులు లక్ష్యసాధన ధ్యేయంగా విద్య అభ్యసన సాగిస్తేనే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని జూనియర్ కళాశాలల జిల్లా నోడల్ అధికారి వెంకటమరణ అన్నారు. పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డేను మంగళవారం బాలాజీ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. నోడల్ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండి లక్ష్యం నిర్దేశించుకుని చదువుకుంటేనే జీవితంలో అనుకున్నది సాధిస్తామన్నారు. చదువుతో పాటు సామాజిక సంబంధాల సామాజిక విలువలు, పరస్పర సహకారం, రాజ్యాంగం, న్యాయ చట్టాలపై ఇతర అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. సమా జంలో ఉత్తమ పౌరుడిగా ఎదగాలంటే విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సమయ పాలన అలవర్చుకున్నప్పుడే సాధ్యమవు తుందన్నారు. అనంతరం కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేసి అభినందించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పాటలు, నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, సివిల్స్ కోచింగ్ ఉపన్యాసకులు అమర్, నారాయణ చౌదరి, కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్‌గౌడ్, అధ్యాపకులు వి. మదన్మోహన్‌రెడ్డి, పద్మజ, రేవతి, ఎండి గౌస్, బండి నరసింహ, వెంకటయ్య, రాములు, వినోద్, రామకృష్ణ, గోపి, నాన్ టీచింగ్ నిజాముద్దిన్, జయలక్ష్మి తదితరులు ఉన్నారు



విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న అధ్యాపకులు

## నేత్ర పర్వంగా రఘు ప్రేమతీర్థుల ఆరాధన ఉత్సవాలు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 03 ప్రభాతవార్త :** మండలంలోని కోటకొండ నర్సచలం ప్రదేశంలో గల శ్రీ భూ శ్రీనివాస సన్నిధానంలో నేటి నుండి రఘు ప్రేమ తీర్థుల 81వ ఆరాధన ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్మల్యం అష్టోత్తర పారాయణం పంచామృతాభిషేకం అలంకరణ, పల్లకిసేవా, విద్వాన్‌వాది రాజచార్య కూడ్లి పండితులచే ఆధ్యాత్మిక ప్రవచనం, మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ అలంకార బ్రాహ్మణపూజ నిర్వహించారు. శ్రీ భూ శ్రీనివాస సేవా సమితి సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

◆ **అడిషనల్ ఎస్పీ సీహెచ్. రామేశ్వర్**



**సీహెచ్. రామేశ్వర్, అడిషనల్ ఎస్పీ**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వల, మరే విధమైన వేధింపుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లైతే నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని, మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యమని అడిషనల్ ఎస్పీ సీహెచ్.రామేశ్వర్ పేర్కొన్నారు. జిల్లాలో షీ టీమ్స్ ఆకతాయిల నుంచి మహిళలను, యువతులను రక్షించాలని, వారు సమాజంలో ధైర్యంగా జీవించేందుకు భరోసా ఇవ్వాలని, మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే స్పందించి చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా షీ టీం బృందాలు నిఘా పెడుతూ మహిళలు సమాజంలో ధైర్యంగా జీవించవచ్చుననే భరోసా కల్పిస్తామన్నారు. మహిళలపై అనుచితంగా ప్రవర్తించిన వేధింపులకు పాల్పడిన ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. మహిళలకు భద్రత కల్పించేందుకు షీ టీం బృందాలు జిల్లా వ్యాప్తంగా గట్టిగా నిఘా ఏర్పాటు చేశామన్నారు. కళాశాలలు, బస్టాండ్, మార్కెట్ ఏరియాల్లో, షాపింగ్ మాల్స్, రద్దీ ప్రదేశాల్లో షీ టీం బృందం సభ్యులు మామూలు ప్రజానీకంలాగా తిరుగుతూ వేధించిన వారిని గుర్తించి వారి తల్లిదండ్రులను సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేస్తామని, తీరు మార్చుకోక పోతే జైలుకు పంపుతామన్నారు. బాలికలు వేధింపులకు గురైతే నేరుగా షీటీం వాట్సాప్ నెం.8712657676కి ఫిర్యాదు చేయాలన్నారు. లేదా100కు ఫోన్‌చేసి సమాచారమివ్వాలని, సమాచారమిచ్చిన వారివివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆగస్టునెలలో అందిన 16 ఫిర్యాదుల్లో 2కేసులపై ఎఫ్ఐఆర్ చేశామని, 05మందికి కౌన్సిలింగ్ఇచ్చామని, 9 కేసులను పరిష్కరించామని, జిల్లాలో 12 అవగాహన కార్యక్రమాలను చేపట్టినట్లు అడిషనల్ ఎస్పీ సీహెచ్. రామేశ్వర్ తెలిపారు.

# రైతు వేదికను ఉపయోగంలోకి తీసుకురావాలి

◆ **మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**



**రైతు వేదికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 03 ప్రభాతవార్త** :ఓబులాయపల్లి రైతు వేదికను ఉపయోగంలోకి తీసుకురావాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రైతులతో కలిసి రైతు వేదిక చుట్టు ఉన్న పరిసరాలను కలివిడిగా తిరిగి పరిశీలించారు. రైతు వేదికను శుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కాసేపు రైతులతో ముచ్చటించారు. రైతు రుణమాఫీ గురించి అడిగి తెలుసుకున్నారు. మళ్లీ రుణాలు ఎవరైనా తీసుకున్నారా అని ప్రశ్నించారు. కాలం మంచిగా అవుతుంది కదా ఏమి పంటలు వేశారని ఒక్కొక్కరిని ఆప్యాయంగా పలకరించి అడిగారు. అనంతరం సర్వే నంబర్ 112లో రెవెన్యూ అధికారులతో కలిసి నూతనంగా ఏర్పాటు చేయబోయే సబ్‌స్టేషన్ కోసం స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ సుందర్‌రాజ్, వినోద్‌కుమార్, మల్లు నర్సింహారెడ్డి, సిరాజ్‌ఖాద్రి, బుద్ధారం సుధాకర్‌రెడ్డి, మల్లు అనిల్‌కుమార్‌రెడ్డి, నరెందర్‌రెడ్డి, బెజ్జుగం రాఘవేందర్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ప్లాంట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే....

మహబూబ్‌నగర్ మండలంలోని మన్యంకొండలో ఉన్న మిషన్ భగీరథ ప్లాంట్‌ను అధికారులతో కలిసి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ప్లాంట్ పనిచేసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్‌లోని ప్రతి హౌస్ దగ్గరకు వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



**అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్3, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 9న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా వనపర్తి జిల్లా వైద్య ఆసుపత్రి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘరెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మర్రికుంట వద్ద నూతనంగా నిర్మిస్తున్న వైద్య కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ సెప్టెంబర్ 9వ తేదీన వనపర్తి జిల్లాకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటించి వైద్య కళాశాల పక్కనే 602పడకల ప్రభుత్వ వైద్య ఆసుపత్రికి శంఖుస్థాపన చేయ నున్నట్లు తెలిపారు. ఇందుకు భవన నిర్మాణం జరిగే చోట స్థలం చదును చేసి శిలాఫలకం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్అండ్ బి, కళాశాల భవన గుత్తేదారుకు సూచించారు. అంతకుముందు వైద్య కళాశాల పనుల పురోగతిపై సమీక్షించారు. వైద్య కళాశాల నిర్మాణానికి నిధుల కొరత లేదని ఇటీవలే పెండింగ్ బిల్లు మొత్తం చెల్లించడం జరిగినందున త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. భావనం పూర్తి చేసేందుకు కాల గడుపు విధించుకొని రోజుకు ఎంతపని చేయాలి ఎంత చేశారు. అనేది నివే దిక రూపొందించి కలెక్టర్ ను తనకు పంపించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ తరగతి గదులతో పాటు బాలుర, బాలికల వసతి గృహాలు డిసెంబర్ వరకు పూర్తి చేసి ఇవ్వాలని, అందుకు లేబర్ సంఖ్యను మరింత పెంచాల్సి ఉంటుం దన్నారు. అదేవిధంగా ప్రహరీ గోడ మొత్తం పూర్తి చేసి గేట్లు అమర్చాలని ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లు నిత్యం పర్యవేక్షణ చేస్తూ పనిలో వేగంతో పాటు నాణ్యత పరిశీలించాలని ఆదేశించారు. రోడ్లు భవనాల డి.ఈ సీతారామస్వామి, తహసిల్దార్ చాంద్ పాషా, ఏ.ఈ, గుత్తేదారు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం పత్తి, వరి రైతులను ఆదుకోవాలి

◆ **జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనివాస్**



**వర్షాలకు నీట మునిగిన పంటలను పరిశీలిస్తున్న సిపిఎం బృందం**

**తెల్కపల్లి, సెప్టెంబరు 03 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన పత్తి, వరి రైతులను వెంటనే ఆదుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని తెల్కపల్లి, కారువంగ గ్రామాలలో ఇటీవల భారీ వర్షాలతో నీట మునిగిన వరి పత్తి ఇతర పంటలు వేసుకుని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ సిపిఎం బృందం ఆధ్వర్యంలో పత్తి, వరి చేనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక ఇబ్బందులు పడి అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి ఉన్నంతలో భూములు సాగు చేస్తుంటే అకాల వర్షాలతో వేసిన పంటలు నీట మునిగి రైతులు అప్పుల పాలయ్యే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అతివృష్టి వచ్చిన అనావృష్టి వచ్చిన నష్టపోయేది రైతన్నలేనని వాపోయారు. వెంటనే ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని రెవెన్యూ అధికారులను, వ్యవసాయ అధికారులను క్షేత్రస్థాయికి పంపించి పంట నష్ట పరిహారం నివేదికలు తయారు చేసి వరి రైతుకు ఎకరానికి రూ. 30 వేలు, పత్తి రైతుకు రూ.20 వేలు నష్టపరిహారం అందజేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపాస్ లక్ష్మణ్, విజయ గౌడ్, రైతులు చింత వెంకటయ్య, గోరెటి చంద్రయ్య, రామలక్ష్మయ్య, ఆంజనేయులు, నాగయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

# హిందూస్థాన్ ఫుడ్స్ పరిశ్రమ కాలుష్యంపై ఫిర్యాదు

**శాంపిల్స్ స్వీకరించిన ఎన్విరాన్మెంటల్ అధికారులు**






**హిందూస్థాన్ ఫుడ్స్ కంపెనీ నుంచి వెలువడిన వ్యర్థాలు దుందుభి వాగులో కలవడంతో వచ్చిన నురగ**

**బాలానగర్, సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దాయపల్లి గ్రామ సమీపంలో ఉన్న హిందూస్థాన్ ఫుడ్స్ పరిశ్రమ కాలుష్యం విడుదల చేస్తుందని పలువురు స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు హైద్రాబాద్ నుండి ఎన్విరాన్మెంటల్ ఈఈ సురేష్‌బాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యేల ఆదేశాల మేరకు ఈ పరిశ్రమ విడుదల చేసే కాలుష్యం శాంపిల్స్‌ను స్వీకరించడం జరిగిందని ల్యాబ్‌కి పంపించిన అనంతరం పై అధికారులకు నివేదిక ఇస్తామని తెలిపారు. పరిశ్రమ హెచ్ఆర్ సురేష్ మాట్లాడుతూ వాస్తవంగా ఎన్నడూ లేని విధంగా తమ పరిశ్రమలో కాలుష్యం విడుదల చేసామని పరిసరాలను కలుషితమయం చేశామని అంటున్నారని అది అవాస్తవమని తెలిపారు. సర్ఫ్ కంపెనీ కావడంతో సర్ఫ్ లిక్విడ్స్ వర్షపు నీటిలో కలవడం వలన ఆ విధంగా నురుఉగు ప్రజలకు కనబడుతుంది. కానీ అది కలుషిత నీరుకాదని చెప్పుకొచ్చారు. కావాలంటే ఆ నీరునేను తాగుతాను మీ ముందు అని మీడియాకు తెలిపారు. తమ కంపెనీ ఆరెంజ్ జోన్‌లో ఉందని, తాము నిబంధ నలను ఎక్కడ అతిక్రమించలేదని, కాలుష్యాన్ని విడుదల చేసి పరిసరాలను ఎక్కడ ప్రభావితం చేయడం లేదని సురేష్ వెల్లడించారు.



**గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు**

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

▶ **ఉత్సవాల వద్ద పరిశుభ్రత పాటించాలి : మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి**

▶ **డిజెలకు అనుమతి లేదు**

▶ **రాత్రి 10గం.ల వరకే మైకులు: మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి**




**సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు03 ప్రభాతవార్త :** గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటి సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్సవాల నిర్వహణకు ఆయా శాఖల తరపున పూర్తి సహకారం అందించడం జరుగుతుందని, అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని, ప్రత్యేకించి పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు గతంలో మాదిరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో గణేష్ ఉత్సవాలు శాంతియుతవాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు ఉత్సవాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా నిర్వహించుకోవాలని ఆమె సూచించారు. మట్టి గణపతులను ఎక్కువ శాతం ఉపయోగించే విధంగా ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. వినాయకులను నిమజ్జనం చేసేచోట గజ ఈతగాళ్లతో పాటు, క్రేన్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరూ ఎలాంటి సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. ఇందుకుగాను అందరు పూర్తి సహకారం అందించాలని, పోలీస్ శాఖ తరపున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఉదయం 6 గం.ల నుంచి రాత్రి 10గ ం.ల వరకు మాత్రమే మైక్‌లను ఉపయోగించాలని, డిజెలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి విద్యుత్ శాఖ ద్వారా అధికారికంగా తీసుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాల ఊరేగింపు సందర్భంగా ఇబ్బందులు కలగకుండా పట్టణంలోని రోడ్లపై గుంతలు లేకుండా మరమ్మతులు చేపట్టాలని, వేలాడే వైర్లు, చెట్ల కొమ్మలను తొలగించాలని, ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ తరపున నిమజ్జనానికి అవసరమైన వాహనాలు ఏర్పాటు చేయాలని కోరారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ మళ్లింపు వివరాలను ముందే తెలియజేస్తామని, వినాయక మండపాల ఏర్పాటు నిర్వహణ కమిటీలు పూర్తి బాధ్యత తీసుకోవాలని, ఏదైనా సమాచారం అందించేందుకు డయల్ 100కు ఫోన్‌చేసి తెలియజేయాల్సిందిగా ఎస్పీ కోరారు. శాంతి కమిటి సభ్యులు పలువురు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన శానిటేషన్ చర్యలు చేపట్టాలని, రహదారుల మరమ్మతులు చేయించాలని, విద్యుత్ అంతరాయంలేకుండా చూడాలని, తాగునీరు, నిమజ్జనం రోజున క్లాక్ టవర్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని, క్లాక్‌టవర్ వైపుకు వచ్చే రోడ్లపై అవసరమైన చోట లైట్లను ఏర్పాటు చేయాలని, పట్టణంలో కుక్కలు, పందులు వంటివి లేకుండా చూడాలని తాగునీటికి ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకోవాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, అడిషనల్ ఎస్పీ రాములు, డిఆర్ఓ రవికుమార్, ఆర్డీఓ నవీన్, విశ్వహిందూ పరిషత్‌జిల్లా అధ్యక్షుడు యాదగిరిరెడ్డి, బురుజు రాజేందర్‌రెడ్డి, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, నల్లవెల్లి కురుమూర్తి, వీరబ్రహ్మచారి, వనగంటి శంకర్, వసంత వెంకటేష్, రామచంద్రయ్య, సాయిబాబబా, ఈద్గా కమిటిఅధ్యక్షులుతకి హుసేన్, రఫీక్‌అహ్మద్, మహ్మద్‌సాదిక్‌హుస్సేన్, మీర్జాబబేగ్, హుంస్, ఇద్రిస్, ఆయాశాఖలఅధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## రిస్క్ చేసి కాపాడిన రెస్క్యూ బృందం

(మొదటి పేజీ తరువాయి)

కలిగిన వెంటనే సమాచారాన్ని పోలీస్, రెవెన్యూ శాఖకు లేదా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి అందిస్తే తక్షణ చర్యలు చేపట్టి బాధితులను ఆదుకుంటామని ఆయన తెలిపారు.

**డిండి ప్రాజెక్టులో కృష్ణమ్మకు ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజలు...**

నాగర్‌కర్నూల్-నల్గొండ జిల్లాల సరిహద్దుల్లో ఉన్న దుందుభీ వాగు డిండి ప్రాజెక్టు గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి నిండి ఓవర్ ఫ్లో కావడంతో మంగళవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ తన అనుచరులతో కలిసి కృష్ణమ్మకు పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 2024-2025 విద్యాసంవత్సరంలో పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యా యుల కొరత ఉన్న పాఠశాలల్లో మండల విద్యాధికారి ఇతర పాఠశాలల నుంచి అవసరమైన ఉపాధ్యాయులను అజస్ట్ చేసి, సమయానికి తరగతుల నిర్వహణను సక్రమంగా చేయాలన్నారు. అక్టోబర్‌లో జరిగే విద్యార్థుల సమ్మటివ్ ఎగ్జామన్స మార్కుల ఆధారంగా రివ్యూ నిర్వహించడం జరుగుతందని అన్నారు. ఫేసియల్ రికగ్నిషన్ సిస్టమ్‌ను పటిష్టంగా అమలు చేసి, విద్యార్థుల ఫిజికల్ అటెండన్స్‌ను సమానంగా ఉంచాలన్నారు. హాస్టల్ విద్యార్థులపై విద్యా సాధన కోసం క్రమశిక్షణ, ఆరోగ్యం, సమయపాలనపై పూర్తిగా దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సబ్జెక్టు వారీగా విద్యార్థుల ఫలితాలను పరిశీలించి, విద్యార్థులపై క్రమపద్ధతిగా నిఘా పెట్టి, ఫలితాలను మెరుగుపర్చేందుకు, సబ్జెక్టు వారీగా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి మండలంలో విద్యార్థుల క్రమశిక్షణ, హాజరు పెంచడం, డ్రాప్-అవుట్లు నివారించడం, మంచి అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఉపాధ్యాయులు అందరూ రోల్ మోడల్ గా ఉండాలని అన్నారు. విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండి, వారి జీవితాలను ప్రభావితం చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగారావు, జెడ్పిసి ఈ.ఓ కాంతమ్మ, ఈ.డి ఎస్.సి రమేష్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక, జిల్లా బి.సి వెల్ఫేర్ అధికారి సరోజమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్ భాష, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారివెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాళ్లు, ఇతర బాలికా విద్యాలయాల ప్రిన్సిపాళ్లు ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ నిబద్ధత భవిష్యత్ తరాలకు పాత పద్ధతులను ప్రసారం చేయాడానికి నిర్ధారిస్తుందన్నారు, ఈ సంప్రదాయాలు కొనసాగడానికి, అభివృద్ధి చెందడానికి అనుమతిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ రామంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దాసు, బిజెపి సీనియర్ నాయకులు రజక నరిసింహ, కిష్టన్న, డబ్బిలేటి నరసింహ, చిత్తారి కిరణ్, రవి ఎకబోటె తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

**లింగాల, సెప్టెంబరు 03 ప్రభాతవార్త :** మండలంలోని అంబట్‌పల్లి, రాంపూర్ గ్రామాల్లో పోచమ్మ బోనాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. శక్తి పూజారి బైండ్లగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలను అందంగా రకరకాల పూలతో అలంకరించి తలపై ఎత్తుకుని పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి ముందుగా గ్రామ దేవత బొడ్రాయి దర్శనం చేసుకుని అక్కడి నుండి బోనాలు పోచమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారి చుట్టు ప్రదక్షిణలు చేసి దూప, దీప నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పచ్చని పంటలతో రైతులు అభివృద్ధి చెందాలని ఆ గ్రామ దేవతలను కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ హన్మంతుంరెడ్డి, మాజీ సర్పంచ్ నాగ రవిశంకర్, బాలకిష్టమ్మ, మాజీ ఎంపిటిసి సుధీర్‌గౌడ్, శ్రీనివాస్ యాదవ్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షపునీరు తొలగింపు

### హర్షం వ్యక్తం చేసిన కుచ్చరకల్ గ్రామస్తులు

**రాజాపూర్, సెప్టెంబరు 03 ప్రభాతవార్త :** గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాజాపూర్ మండలం కుచరకల్ గ్రామంలోని 10వ వ వార్డులో రోడ్డుపై వర్షపు నీరు నిలవడంతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకుపోయారు. గ్రామానికి చెందిన కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకుపోవడంతో స్పందించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నీటిని వర్షపు నీటిని తొలగించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించడంతో మంగళవారం జెసిబి ద్వారా రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని తొలగించారు. రోడ్డుపై వర్షపు నీరు తొలగించడంలో ఆ వార్డు సభ్యులు, కుచ్చరకల్ గ్రామస్తులు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంత బోకాస్

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులలో కనీసం తట్టెడు మట్టి అయినా ఎత్తారా అని మాట్లాడారు, ప్రాజెక్టులలో ఏమైనా పని చేస్తే, వాటి రికార్డులను బయటపెట్టాలి డిమాండ్ చేశారు. ప్రభుత్వ చొరవ చూపి ఉండింటే కృష్ణా నదిలో పోయిన 3 రోజుల నీళ్లను పాలమూరు రంగారెడ్డి 12.30 లక్షల ఎకరాలకు నీళ్లు తెచ్చుకోవడానికి వెసులుబాటు ఉండేది. అలాంటిది నీళ్ల మొత్తాన్ని కృష్ణ నది పాలు చేశారు అని అన్నారు. 9 నెలల పాలనలో ఒక్క పనైనా మొదలు పెట్టారాకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9 నెలలు గడుస్తుంది ఈ అభివృద్ధి పని అయినా పూర్తి చేశారా, అంతా బోకాస్ మాటలు తప్ప ప్రజలను మభ్యపెట్టి అధికారం వచ్చి ఏ పనిచేయకుండా కాలం గడుపుతుంది, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉంటాం ఏది చేసినా నడుస్తుంది అన్న కోణంలో ఉన్నారు. తప్ప అభివృద్ధి చేసేది ఏమీ లేదు అని అన్నారు. ప్రజలను కాపాడాల్సిన హెలికాప్టర్లు ఎక్కడెళ్ళాయివిపత్తి సమయంలో ప్రజలను కాపాడేసిన హెలికాప్టర్ ఎక్కడ వెళ్ళాయి, ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తుంటే ప్రభుత్వంలో ఉండే మంత్రులు ఏం చేస్తున్నారు, ప్రజల ప్రాణాలంటే లెక్కలేకుండా వివరిస్తున్నారు, ప్రయాణాలు, పెళ్లిళ్ల కోసం హెలికాప్టర్లు వస్తాయి, ప్రజల ప్రాణాలు పోతున్నాయి, అంటే హెలికాప్టర్లు తీసుకురాలేరా అని మాటాడారు. గతంలో పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రి విపత్తి సమయంలో చనిపోయిన వ్యక్తికి 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారంలో నడుపుతున్న మీ ప్రభుత్వం ఆ 25 లక్షల రూపాయలు ఎక్కడ వెళ్లాలి అని ధ్వజమెత్తారు. పాలమూరులో ఉన్న మంత్రికి అభివృద్ధి పట్టదు పాలమూరులో ఉన్న మంత్రి అమరవీధి పట్టదు కానీ, కక్షలు సాధింపు చర్యలు చేస్తాడు తప్ప, అభివృద్ధి చేయాలన్నా ఆలోచన కూడా ఉండదు అలాంటి నేత గురించి మాట్లాడాల్సిన అవసరం కూడా లేదని అన్నారు. పంట నష్టానికి ఇస్తున్న మన మాట అంతా బోకాస్ మాటలు తప్ప, అజల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. ఇప్పటికైనా ఎంత పంట నష్టం అయిందని లెక్క కట్టి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని నీట మునిగిన బాధితులకు పునరావసం కల్పించాలి ప్రజలను ఆగం చెయ్యొద్దు అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడ్, గ్రంథాలయ మాజీ చైర్మన్ బి లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి నిరుపేదలకు వరం



**కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న దృశ్యం**

**రాజాపూర్, సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** కళ్యాణలక్ష్మి నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ నాయకులు, జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి సోదరులు జనుంపల్లి దుష్యంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాజాపూర్ మండలానికి చెందిన పలువురు లబ్దిదారులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగాదుష్యంత్‌రెడ్డి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తుందని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తూ వస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, పలువురు అధికారులు రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గండి పడిన కేఎల్ఐ కాలువ

**-నీట మునిగిన పంటను పరిశీలించిన వ్యవసాయాధికారి సురేష్**

**కల్వకుర్తి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి మండలంలో ఎల్లికట్టలో గ్రామసమీపంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డీ-61 కాల్వ తెగిపోయి కాల్వకు పెద్ద గండి పడటంతో దిగువన ఉన్న పత్తి మరియు వరి పంటలు పూర్తిగా నీట మునిగాయి. మంగళవారం కల్వకుర్తి అగ్రికల్చర్ ఏఓ సురేష్, ఎల్లికట్ట మాజీ సర్పంచ్ రాకేష్‌కుమార్‌లు నీట మునిగిన పంటలను పరిశీలించారు. తీవ్రంగా నష్టపోయిన రైతులు భూపాల్, వెంకట్‌రెడ్డి, చంద్రయ్య, జైపాల్‌రెడ్డి, సత్యనారాయణలతో మాట్లాడి పంటనష్టవివరాలనుప్రభుత్వందృష్టికితీసుకెళ్లినష్టపరిహరం అందిస్తామన్నారు. రైతులు అధైర్యపడవద్దన్నారు

# వాడవాడలా కొలువుదీరనున్న గణనాథులు

**-విక్రయానికి దేవరకద్రలో రకరకాల గణనాథులు**

**-మండపాలను సిద్ధం చేసుకొంటున్న భక్తులు**

**-నిత్యపూజలందుకోనున్న బొజ్జగణపయ్యలు**

**-7న వినాయకచవితి**



**దేవరకద్ర, సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో వినాయక చవితి వేడుకలకు ఆయా గ్రామస్థులు అన్ని ఏర్పాట్లు చేసుకొంటున్నారు. ప్రతి ఏడాది వినాయకచవితి వేడుకలను మండల ప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయతీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ వినాయకచవితి వేడుకలకుఅన్ని ఏర్పాట్లు చేసుకొంటున్నారు. ఈ నెల7న వినాయక చవితి వేడుకలను జరుపుకోనున్నారు. దీనికిగాను ఆయా గ్రామాలలో వినాయకులను ప్రతిష్ఠి ంచడానికి వినాయక మండపాలను సిద్ధం చేస్తున్నారు. వినాయక చవితిరోజు ఆయా గ్రామాలలో గణనాథులను ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తారు. ఇలా ఒక్కోప్రాంతంతలో ఒక్కోమాదిరిగా వినాయకులను ప్రతిష్ఠించి నిమ జ్జనం చేస్తారు. వినాయకుల మండపాలను పోటాపోటీగా అలంకరిస్తున్నారు. ఇలా ప్రతిష్టించిన గణనాథులకు నిత్యపూజలు చేస్తారు. దేవరకద్రతో పాటు ఆయా గ్రామాలలో వినాయక చవితి వేడుకలకు అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.



**దేవరకద్రలో విక్రయానికి రకరకాల గణనాథులు:** దేవరకద్రలో విక్రయానికి రకరకాల గణనాథులను విక్రయదారులు సిద్ధం చేశారు. రాజస్థాన్ నుండి ప్రతి ఏడాది కొన్ని కుటుంబాలు దేవరకద్రకు వచ్చి వినాయకులను తయారుచేసి విక్రయిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఎప్పటిలాగానే రకరకాల వినాయకులను విక్రయానికి సిద్ధం చేశారు. రంగురంగుల వినాయకులు చూపరులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. మహారాజ, కృష్ణుడు, తలపాగ గణేశ్, గోమాత గణేశ్, ఆయోధ్య వినాయకుడు ఇలా వివిధ రకాల వినాయకులను విక్రయదారులు తయారుచేసి విక్రయానికి పెట్టారు. ఇదివరకే కొన్ని వినాయకులను ఆయా గ్రామస్థులు బుకింగ్ కూడ చేసుకొన్నారు. రాయచూర్ రోడ్డులో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సబ్‌స్టేషన్ ఎదురుగా వినాయకులను విక్రయానికి స్దిద్దంగా ఉంచారు.